



# మనం వరంగల్

## ఉమ్మడి జిల్లా అనుబంధం

శనివారం, ఆగస్టు 26 2023 పేజీలు


## బీసీ కులవృత్తులు, చేతివృత్తిదారులకు
# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ధర్మసాగర్, ఆగస్టు 25, మనం న్యూస్ :** బీసీ కులవృత్తులు చేతి వృత్తుదారులకు అందించే లక్ష రూపాయల ఆర్థిక సాయం నిరంతర ప్రక్రియని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదిక సమావేశ మందిరంలో హన్మకొండ జిల్లా పరిధిలోని ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు (గర్మిల్లపల్లి, వెంకటాపూర్ గ్రామాలు) మండలాలకు సంబంధించిన బిసి కుల వృత్తులు, చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం పథకంలో భాగంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని 95 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సీఎం కేసీఆర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానానికి అనుగుణంగా జనాభా ప్రాతిపదికన కులాలను ఎంచుకొని ఒక కులం తర్వాత ఒక కులానికి ఆర్థిక సహకారం ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. మొదటగా చేనేత కార్మికుల కోసం లక్ష రూపాయల రుణమాఫీ, మగ్గంపై పన్ను రద్దుచేసి నూలు కొనుగోలు పై 40 శాతం సబ్సిడీ అందివ్వడం, నేతన్నకు భీమ పేరుతో ప్రమాదవశాత్తు మరణించిన లేదా సహజ మరణం పొందిన నేతన్నలకు ఐదు లక్షల రూపాయల భీమా సౌకర్యం అందించడం, 50 సంవత్సరాలు దాటిన చేనేత కార్మికులకు 2016 /- పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ముదిరాజులకు ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ, చేపలు పట్టడం కోసం వలలు ఇవ్వడం, పట్టిన చేపలు అమ్ముకొనుటకు సబ్సిడీపై వాహనాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గౌడన్నల కోసం తాటిచెట్టు మీద బకాయిలను పూర్తిగా రద్దు చేసి, గీత కార్మికుల ప్రమాద భీమా, శాశ్వతంగా అంగవైకల్యం పొందిన వారికి ఇచ్చే భీమా సౌకర్యాన్ని రెండు లక్షల నుంచి 5 లక్షలకు పెంచడం, 50 సంవత్సరాలు దాటిన గీత కార్మికులకు 2016 రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. గొల్ల కురుమలకు ఉచితంగా గొర్రెపిల్ల పంపిణీ చేపట్టి, ఒక్కొక్క లబ్ధిదారుడికి ఒక పొట్టేలు, 20 గొర్రె పిల్లలు ఇచ్చే కార్యక్రమాన్ని కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ -మిగతా 2లో



## ఇసుక ర్యాంపుల నిర్వహణలో బ్రోకర్ల ఓవరాక్షన్
## తీవ్రంగా నష్టపోనున్న గిరిజన ఇసక సొసైటీ సభ్యులు
## ఇసుక సేకరణలో భారీ వ్యత్యాసాలు
## మైనింగ్ అధికారుల పర్యవేక్షణ కరవు

# సొమ్ము కరిది... సోకొకడిది

వెంకటాపురం నుగూరు, ఆగస్టు 25, మనం న్యూస్ : ములుగు జిల్లా ఏజెన్సీలోని ఇసుక ర్యాంపుల్లో ఎవరికి వారు అందిన కాడికి ఇసుక సేకరణ పేరుతో ఇష్టానుసారంగా దోచుకుంటున్నారు. గిరిజన ఇసుక సొసైటీల మాటున అనధికార వ్యక్తులు ఎత్తనంత గిరిజన ఇసుక సొసైటీలకు చివరకు నష్టాన్ని కలిగించే విధంగా వ్యవహరిస్తుండడం విశేషం. వీటిపై పూర్తి అవగాహన లేని ఇసుక సొసైటీ సభ్యులు ప్రస్తుతం బ్రోకర్లకు వత్తాసు పలుకుతున్నారు. కానీ ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇసుక సేకరణ పూర్తయిన తర్వాత ఆయా ర్యాంపుల వద్ద విచారణ జరిపి, దర్యాప్తు కొనసాగిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ఇసుక సొసైటీలో ప్రభుత్వం సేకరించడానికి ఇచ్చిన అనుమతి కంటే కొందరు రైజింగ్ కాంట్రాక్టర్లు ఈ బ్రోకర్ల సహాయంతో లక్ష్యాన్ని మించి అధికంగా ఇసుకను గోదావరి నుండి కొల్లగొడుతున్నారని ఆరోపణలు అధికంగా ఉన్నాయి. అనేక ఇసుక ర్యాంపుల వద్ద ఇదే పరిస్థితి నెలకొన్నదని ఆయా ప్రాంతాల్లోని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అనుమతి ఇచ్చిన ఇసుక సేకరణ కంటే కొన్ని ర్యాంపుల్లో అధికంగా ఇసుక సేకరణ జరిపి అక్రమంగా ఆయా ప్రాంతాల నుండి ఇసుకను నకిలీ వే బిల్లుల రూపంలో తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గోదావరి నదిలో ములుగు ఏజెన్సీ ప్రాంతం నుండి -మిగతా 2లో



## కిట్స్ వరంగల్‌లో "ఎమర్జింగ్ ట్రెండ్స్ఇన్ ఎంబెడెడ్ సిస్టమ్ అప్లికేషన్స్" అంశంపై స్టూడెంట్ ఇంటరాక్టివ్ సెషన్



**వరంగల్, ఆగస్టు 25, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ మొదటి సంవ త్సరం బిటెక్ విద్యార్థుల కోసం " ఎమర్జింగ్ ట్రెండ్స ఇన్ ఎంబెడెడ్ సిస్టమ్ అప్లికే షన్స్" అనే అంశంపై స్టూడెంట్ ఇంటరాక్టివ్ సెషన్‌లను 2023 ఆగస్టు -మిగతా 2లో

# సొమ్మొకరిది.... సోకొకడిది !!

**మొదటి పేజీ తరువాయి...**గతంలో నకిలీ వేబిలులతో ఇసుకను తరలిస్తుండగా తనిఖీల్లో అనేక లారీలు పట్టుబడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. తప్పుడు వే బిల్లులు సృష్టించి వందలాది ఇసుక లారీలను అక్రమంగా తరలించగా వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల తనిఖీల్లో అడ్డంగా దొరికిపోయిన పలువురు మోసగాళ్లను పోలీసులు అరెస్టు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఎన్ని అక్రమాలు గతంలో జరిగి పోలీసులకు అడ్డంగా దొరికిన ఇంకా కొందరు తిరుగులేదని ఎంతటి మోసాలైనా చేయవచ్చని ధీమాతో ఇసుకను తోడేళ్ల అక్రమంగా తోడేస్తున్నారు. వెంకటాపురం నుగూరు మండలంలోని వాళ్ళు ఇసుక రీచ్ లో ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఆరోపణలు ఉన్నాయి. ఆలు బాగా ప్రాంతానికి చెందిన ఓ వామపక్ష పార్టీ నాయకుడు ఇసుకరిచ్చిన వ్యవహారాల్లో మంచి దిట్టగా పేరు తెచ్చుకున్నాడు. పలు ఇసుక ర్యాంపుల నిర్వహణ బాధ్యతలు తానే చూసుకుంటూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడని గిరిజన సంఘాల నాయకులు సైతం విమర్శలు చేస్తున్నారు. ఇసుక సొసైటీలు ఈ ప్రాంతంలో ప్రారంభమైనప్పటి నుండి అన్ని తానే వ్యవహరించిన ఈ వ్యక్తి ప్రస్తుతం భోదాపురం ఇసుక సొసైటీ నిర్వహిస్తూ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ వ్యక్తిని మావోయిస్టులు హెచ్చరించడంతో ఆలుబాక ప్రాంతం నుండి వెళ్లిపోయి భద్రాచలం ప్రాంతంలో తలదాచుకున్నాడని మళ్లీ కొన్ని సంవత్సరాల తర్వాత ఇసుక రీచ్ లో పేరుతో ఈ ప్రాంతానికి వచ్చి కొన్ని ర్యాంపుల వ్యవహారాల్లో అన్ని తానే వ్యవహరిస్తూ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నాడని విమర్శలు ఉన్నాయి. అధిక లోడింగ్ లకు పాల్పడుతూ ఇసుకను అక్రమంగా తరలించడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఈ నాయకుడు రేజింగ్ కాంట్రాక్టర్ వద్ద నుండి లక్షలాది రూపాయలను వసూలు చేసి రహస్యంగా అజ్ఞాత వ్యక్తులకు అందజేస్తూ ఉంటాడనే ఆరోపణ సైతం ఉన్నాయి. ఇసుక కాంట్రాక్టర్ల వద్ద భారీ ఎత్తున ముందస్తుగానే డబ్బులు వసూలు చేసి ఈ ప్రాంతంలో హడావిడి చేస్తూ అన్ని తానే వ్యవహరిస్తున్నట్లు ఇసుక కాంట్రాక్టర్ల వద్ద బిల్డప్ ఇస్తూ లగ్జరీ లైఫ్ అనుభవిస్తూ అమాయక గిరిజనులను ఆర్థికంగా నష్టం కలిగించేలా వ్యవహరిస్తుంటారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సొమ్మొకరిది సోకొకరిది అన్న చందంగా కొంతమంది బ్రోకర్లు వ్యవహరిస్తూ గోదావరి తీరంలో ఇసుకను యదేచ్ఛగా దోచుకుంటూ లక్షలాది రూపాయలు వెనకేసుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారిని దోచుకుంటూ గోదావరి నదిలో ఇసుకను అక్రమంగా దోపిడీదారులకు దోచిపెడుతూ ఖనిజ సంపదను దోచుకుంటున్న వారిపై అధికారులు దృష్టి పెట్టాలని, అసాంఘిక శక్తులకు రహస్యంగా నగదు అందిస్తున్న కొంతమంది బ్రోకర్లపై పోలీసు అధికారులు నిఘా పెట్టాలని పలువురు కోరుతున్నారు. మైనింగ్ అధికారులు చిత్తశుద్ధితో నిరంతర పర్యవేక్షణ జరిపి ఇసుక అక్రమ తరలింపును అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### బీసీ కులవృత్తులు, చేతివృత్తిదారులకు

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మొదటి పేజీ తరువాయి...**రాష్ట్రంలో మాత్రమే అమలవుతున్నాయని తెలిపారు. బీసీ కులాలలో చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకునే వారికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహకారం, ఆర్థిక చేయూత అందించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బిసి కులవృత్తులు, చేతి వృత్తిదారులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు.

మొదటి దఫాగా నియోజకవర్గానికి 300 మంది చొప్పున అందించాలని ఉద్దేశంతో నిర్ణయించి నియోజకవర్గానికి మంజూరైన 300 చెక్కులలో 205 చెక్కులు మొదటి విడతలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. 70 ఎండ్లకు పైగా పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఎంచేసిదని అని ప్రశ్నించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజా సంక్షేమంకోసం సంక్షేమ పథకాలు, రైతాంగ పురోగతి రైతు సంక్షేమ పథకాలు, కనుమరుగవుతున్న కులవృత్తుల ప్రోత్సాహకాలు అందిస్తూ వారికి అండగా నిలిచింది కేసీఆర్ క్కరెనన్నారు. గత ప్రభుత్వాల హయాంలో వలసలు వెళ్లిన ప్రజలను రాష్ట్రంలో ఉపాధి కల్పిస్తూ తిరిగి స్వరాష్ట్రంకి తీసుకువస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదని ఆయన అన్నారు. అనతి కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తిచేసి తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కు దక్కిందన్నారు. రైతులకు 24 గంటల కరెంటు, పంటపెట్టుబడి, రైతుబీమ, రైతుబంధు అందుబాటులో ఎరువులు అందిస్తూ వారికి అండగా ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు.నిరుపేద కుటుంబంలోని ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా రూ.100116/- అందించిన ఘనత సిఎం కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు. 70 ఎండ్లు ఏమిచేయలేని కాంగ్రెస్ పార్టీ మళ్లీ కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్న ప్రతిపక్ష పార్టీల కుట్రలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే దళితబంధు, అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపచేస్తామని అది నిరంతర ప్రక్రియ అని ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మి ఆందోళన చెందవద్దని ఆయనతెలిపారు.వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రభుత్వ అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

### కిట్స్ వరంగల్‌లో "ఎమర్జింగ్ ట్రెండ్స్ఇన్ ఎంబెడెడ్ సిస్టమ్ అప్లికేషన్స్" అంశంపై

# స్టూడెంట్ ఇంటరాక్టివ్ సెషన్

**మొదటి పేజీ తరువాయి...** 25న ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, మెకానికల్ ఇంజనీరింగ్ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్ వంటి 5 వేదికలలో స్టూడెంట్ ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అధ్యాపకులు, సిబ్బందిని ఎంబెడెడ్ సిస్టమ్ అప్లికేషన్స్‌లో ఎమర్జింగ్ ట్రెండ్స్ అనే అంశంపై స్టూడెంట్ ఇంటరాక్టివ్ సెషన్‌లను నిష్ణాతులైన అధ్యాపకులు నిర్వహించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ బిటెక్ తో కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ల సమ్మేళనమే ఎంబెడెడ్ సిస్టమ్ అని అన్నారు. ఎంబెడెడ్ సిస్టమ్‌లు పెద్ద సిస్టమ్‌లో కూడా పని చేయవచ్చు, సిస్టమ్ లు ప్రోగ్రామబుల్ కావచ్చు లేదా ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్ ల ఆధారంగా స్థిరమైన కార్యాచరణను కలిగి ఉంటాయి. దేశ ప్రగతిలో ఇంజినీరింగ్ ప్రాముఖ్యతను ఆయన ప్రస్తావించారు. ఇంజనీర్లు నైతికత, విలువలతో ప్రొఫెషనల్‌గా ఉండాలి. విద్యార్థులు సహకార పనిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి, ఇంటర్ డిసిప్లినరీ బ్రాంచీలతో పాటు పని చేయాలి. విద్యార్థులు వినూత్న నైపుణ్యాలను పెంపొందించుకుని విభిన్నంగా ఆలోచించి తమ రంగాల్లో రాణించాలన్నారు. వినియోగదారు, పారిశ్రామిక, ఆటోమోటివ్, గృహోపకరణాలు, వైద్యం, టెలికమ్యూనికేషన్, వాణిజ్య, ఏరోస్పేస్, సైనిక అనువర్తనాల్లో ఎంబెడెడ్ వ్యవస్థలు సాధారణంగా కనిపిస్తాయని ఆయన నిర్ధారించారు నొక్కి చెప్పారు...

ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి రాజగోపాల్, వివిధ విభాగాల విభాగాధిపతులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు డాక్టర్ డి ప్రభాకర చారి, డాక్టర్ కె శివ శంకర్, ఎస్ఐపి కన్వీనర్లు డాక్టర్ పి ప్రభాకర్ రావు, డాక్టర్ ఆర్ శ్రీకాంత్, రిసోర్స్ పర్సన్లు ప్రొఫెసర్ ఎల్ సుధీర్‌రెడ్డి (డీన్ పి అండ్ ఈ), డాక్టర్ ఎం రఘురామ్ (హెడ్, ఈసీఐ), డాక్టర్ శ్రీకాంత్ పబ్బ (హెడ్ ఎంఈడి), డాక్టర్ వి స్వాతి, డాక్టర్ బి జీవన్, పిఆర్ఓ సిబ్బంది, 865 మంది విద్యార్థులు పాల్గొన్నారు.















## ఓటర్ లిస్టులో పేరు కోసం దరఖాస్తులు ఆహ్వానం



**కాటారం, ఆగస్టు 25, మనం న్యూస్ :** ఈనెల 26, 27 తేదీలలో 18 సంవత్సరాల నిండిన యువతి, యువకులకు వయోజనులై ఓటర్ లిస్టులో పేరు నమోదు కాని వారి కొరకు, ఎన్నికల కమిషన్ వారిచే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించబడు తుందని కాటారం తహసిల్దార్ అంతే నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ నమోదుకు దరఖాస్తులు పోలింగ్ ప్రాంత బిఎల్ఓ కు గాని, లేదా తహసిల్దార్ కార్యాలయంలో కానీ దరఖాస్తులను అందజేయాలని ఎమ్మార్వో వెల్లడించారు .

## కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అమృతారావు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 25, మనం న్యూస్ :** హైదరాబాద్ లోని గాంధీభవన్లో ఎలక్షన్ కమిటీ సభ్యులకు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోసం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారపు అమృత రావుదరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎంతమంది అయినా టికెట్ అడగవచ్చునని అధిష్టానం గుర్తించి ప్రజల కోసం పనిచేసే నాయకులు ఎవరు అని గుర్తిస్తారని నమ్మకం ఉన్నదని తప్పకుండా టికెట్ నాకే వస్తుందని ఆయన ఆశించారుఎంతోమంది పార్టీలు మారారని వివిధ పార్టీలోకి వెళ్లి వచ్చారని సీట్లు ఎక్కడెక్కడ అడుగుతున్నారని అయినా నేను మాత్రం ఒక్క స్టేషన్ ఘన్పూర్ ను వదిలి ఎప్పుడు వెళ్లలేదని తప్పకుండా నియోజకవర్గ ప్రజలు నన్ను గుర్తిస్తారని అధిష్టానం నాకిస్తే తప్పకుండా గెలుస్తానని ఆయన అన్నారు

## వాసం వివేక్‌ను సన్మానించిన కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్, ఆగస్టు 25, మనం న్యూస్ :** యూరోప్ లో అత్యధిక ఎత్తయిన మౌంట్ ఎల్బర్న్ పర్వతాన్ని ములుగు జిల్లా మంగపేట మండలం వాడాగూడేనికి చెందిన టెక్ మహేంద్ర ఉద్యోగి వాసం వివేక్ కుమార్ అధిరోహించారు. రష్యా జార్జియా సరిహద్దుల్లో ఉండే ఈ పర్వతం సముద్ర మట్టానికి సుమారు 5 ,642 మీటర్లు (18 ,510 అడుగులు) ఎత్తులో ఉంటుంది. ఇది ప్రపంచంలోని 10 వ అత్యంత ప్రముఖ శిఖరంగా పేరుగాంచించింది. ఐరోపా, ఆసియ దేశాల్లోనే అత్యధిక ఎత్తులో ఉండే అగ్నిపర్వతం ఈ శిఖరం పై ఉంటుందని చెబుతున్నారు. (15-8-2023) పంద్రాగస్టు రోజు వివేక్ ఈ పర్వతాన్ని అధిరోహించి భారత జాతీయ జెండా, తెలంగాణ మ్యాప్ ప్రదర్శించిన వాసం వివేక్ కుమార్ ను శుక్రవారం వరంగల్ కలెక్టర్ పి ప్రావీణ్య, అడిషినల్ కలెక్టర్ కోట వాత్సల్య, సామాజికవేత్త ఈవి శ్రీనివాస్ రావు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల నాగేశ్వర్ రావు, కుసుమ శ్యామసుందర్, ఉదయ్, ఎండి నేహాల్, జి రవిందేర్ గౌడ్ పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్ పై పీడీ యాక్ట్




**వరంగల్, ఆగస్టు 25, మనం న్యూస్ :** గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న గంజాయ్ స్మగ్లర్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు జిల్లా పందికుంట గ్రామానికి చెందిన చెక్క కుమార స్వామి కి ఆత్మకూరు ఇన్స్పెక్టర్ రవిరాజు హైదరాబాద్ లోని చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో పోలీస్ కమిషనర్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను శుక్రవారం అందజేశారు. పీడీ యాక్ట్ ఉత్తర్వులు అందుకున్న నిందితుడు సులభంగా డబ్బు సంపాదించలానే ఆలోచనతో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు మహారాష్ట్ర, హైదరాబాద్ ప్రాంతల్లో విక్రయించేవాడు. ఈ ఏడాది మే 29 తేదిన నిందితుడు కారులో 24 లక్షల రూపాయల విలువ గల 120 కేజీ ల గంజాయి ని హైదరాబాద్ కు తరలిస్తుండగా ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేసి జైలు కు తరలించారు. నిందితుడిపై ములుగు, మహబూబాబాద్ జిల్లా లోని గూడూరు పోలీస్ స్టేషన్ లో పలు కేసులు, మహారాష్ట్ర లోను రెండు కేసులు నమోదు కాబడ్డాయి. దేశ అభివృద్ధి కి కీలకముగా నిలిచే యువత కు మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చి యువత భవిష్యత్తు తో చెలగాటం ఆడుతున్న గంజాయి విక్రయదారులపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ గంజాయి విక్రయదారులను హెచ్చరించారు.

## మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**-గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి**



**దేవరుప్పుల, ఆగస్టు 25, మనం న్యూస్ :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం దారవత్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ అధ్యక్షులు జగన్, సురేష్, అశోక్, సిద్దు అధ్వర్యంలో గౌతమ్, వినోద్, సందీప్, ప్రవీణ్, వెంకన్న, సతీష్, సాయి, సుమన్, యాకు, శ్రీను, వంశి, యాకన్న, రవి, యకన్న, హరీష్, నవీన్, చందర్, సోమన్న, సాయి రామ్, మంగర్, నిమా, భాస్కర్, నవీన్, రాజు, స్వామి, రమేష్, సోమన్న, స్వామి తదితరులు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి ని చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తండాలను నూతన గ్రామపంచా యితీలని చేసిన ఘనత సీఎం కెసిఆర్ ది అని అన్నారు. ఎస్టీ లను ఎన్నో రకాలుగా ఆదుకుంటున్నది దేశంలో ఒక్క సీఎం కెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని మంత్రి తెలిపారు. ఇదే సందర్భంలో పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు తాము ఆకర్షితులమై, అభివృద్ధిలో భాగస్వాముల ము కావడానికి బిఅర్ఎస్ లో చేరుతున్నట్లు చెప్పారు. అలాగే మన పాలకుర్తి ప్రాంతంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి ని చూసి రాబోయే ఎన్నికల్లో దయన్న అధిక మెజారిటీ తో గెలిపించేందుకు తన వంతు బాధ్యతగా పని చేస్తామని మంత్రికి తెలియజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పలు పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరిక

**-అభివృద్ధి కొరకు ఐక్యంగా కలిసిరావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే**



**నర్సంపేట, ఆగస్టు 25, మనం న్యూస్ :** ముదిగొండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ జక్కుల స్వరూప అశోక్ వార్డు మెంబర్లతో పాటుగా ముప్పై కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరినారు. అనేక ఎండ్లుగా కుంటుపడిన నియోజకవర్గ అభివృద్ధిని గెలిచిన అనతికాలంలోనే ప్రగతి దిశగా ఒక్కొ రంగాన్ని పరుగులు పెట్టిస్తున్న విజన్ ఉన్న నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని అభివర్ణిస్తూ వారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినందుకు ఎంతో సంతోషిస్తున్నామని ఈ సందర్భంగా అభిప్రాయాన్ని బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు వ్యక్తం చేశారు. ముదిగొండ గ్రామం నుండి బిఅర్ఎస్ లో చేరిన వారు ...

జక్కుల సురేష్, జక్కుల అశోక్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల స్వామి, ఆరూరి రాజు, జన్ను నర్సయ్య, యం.డి. బాషా, సామల వెంకటేశ్వర్లు, పిండి యాదయ్య, జక్కుల కుమారస్వామి, ఆగయ్యా, సురేష్, మట్ట రవి, మల్లయ్య, పేసరు రాజు, అనిల్, సతీష్, మల్లయ్య, పొన్నబోయిన రాజు, మట్ట రాజు, జన్ను అశోక్, మొగిలి, ప్రవీణ్, నర్సయ్య, ఎర్ర రాజు, ఎండి షకిర్, ఎట్టే రాంబాబు, అశోక్, తరాల శేఖర్, ఆరే రవి, ఆరురి రవి, గొడిశాల శ్రీను, జన్ను మధార్ తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వీరందరికీ నెక్కొండ మండల ఎంపీపీ, జెడ్పిటీసీ, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు



**పాలకుర్తి, ఆగస్టు 25, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు మండలం, హరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గొండ్యాల కృష్ణ బిఆర్ఎస్ పార్టీలో చేరగా, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎంబిబిఎస్ కన్వీనర్ కోటాలో ఫ్రీ సీటు సాధించిన కేదాసి రీనా



**గీసుగొండ, ఆగస్టు 25, మనం న్యూస్ :** గీసుగొండ మండలం బొడ్డు చింతలపల్లి గ్రామానికి చెందిన (ఎమ్మార్పీఎస్ టిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేదాసి మోహన్ మాదిగ కూతురు కేదాసి రీనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంబిబిఎస్ కన్వీనర్ కోటాలో ప్రతిమ కాలేజ్ కరీంనగర్ లో ఫ్రీ సీటు సాధించి తన తల్లిదండ్రులకు గొప్ప పేరు సంపాదించింది. ఈ సందర్భంగా కేదాసి రీనా మాట్లాడుతూ నా తల్లిదండ్రులు నన్ను ఎంతో కష్టపడి నన్ను చదివించి ఈ స్థాయికి తీసుకువచ్చిన నా తల్లిదండ్రులకు పాదాభివందనాలు తెలుపుతున్న అలాగే నాకు కన్వీనర్ కోటాలో ఎంబిబిఎస్ ఫ్రీ సీటు రావడం రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ నేను పేదవారికి నా వృత్తి ద్వారా త్వరలో మా నాన్న ఆశయ సాధనలో భాగంగా ప్రజాసేవ చేస్తాను నా తల్లిదండ్రులకు పేరు కీర్తి ప్రతిష్టలు చాటుతానని అన్నారు

## సెల్ ఫోన్లు అప్పగింత

**నర్మెట్ట, ఆగస్టు 25, మనం న్యూస్ :** మండలంలోని కన్నెబోయిన గూడెంకు చెందిన ఉప్పరి సాయి కృష్ణ, అమ్మపురంకు చెందిన గుంటుపల్లి వెంకటేష్ వేరువేరు సందర్భాలలో తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకొని పోలీసులను ఆశ్రయించారు. కాగా స్పందించిన పోలీసులు సిఈఐఆర్ టెక్నాలజీ అప్లికేషన్ ద్వారా వివరాలు తెలుసుకొని తెప్పించిన ఎస్సై గైకడ్ అనిల్ కుమార్ శుక్రవారం రోజు అప్పగించారు. ఈ సందర్భంగా సాయి కృష్ణ, వెంకటేశ్ ఎస్సైతో పాటుగా కానిస్టేబుల్ రమేష్, గోపాల ప్రవీణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**నర్మెట్ట, ఆగస్టు 25, మనం న్యూస్ :** 60 మంది లబ్ధిదారులు మండలంలోని 60 మంది లబ్ధిదారులకు ఐకెపి శ్రీ శక్తి భవనములో నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయనున్నట్టు ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ శుక్రవారం తెలిపారు. నర్మెట్ట 9, అమ్మాపురం 5, బొమ్మకూరు 5, గండిరామారం 5, మచ్చుపాడు 2, సూర్య బండ తండా 1, డిసి తండ 3, హనుమంతపూర్ 4, ఇసుక భాయ్ తండ 2, మాన్సింగ్ తండా 5, మల్కాపేట, ఆగపేట 1, వెల్దండ 8, కన్నెబోయిన గూడెం 3, ఇప్పలగడ్డ 1, గుంటూరు పల్లి 2, సంబంధిత అధికారులు లబ్ధిదారులు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ తెలిపారు.

# మాదిగల పట్ల వివక్షత చూపుతున్న రాజకీయపక్షాలు

### -మాదిగల జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి



**వెంకటాపురం నుగూరు, ఆగస్ట్ 25, మనం న్యూస్ :** 30 ఏళ్ల మాదిగల ఉద్యమం పట్ల అగ్రవర్ణ భావజాలం కలిగిన రాజకీయ పార్టీలు వివక్షత చూపుతున్నాయని ములుగు జిల్లా మాదిగల జేఏసీ అధ్యక్షుడు అంబాల మురళి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో జరిగిన నలుగుర్ జిల్లా మాదిగల జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మాదిగల పట్ల మాదిగల ఉమ్మడి రిజర్వేషన్ పోరాటాల పట్ల అనుకూలంగా మాట్లాడిన ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మర్చిపోయారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా మాదిగల ఉద్యమాన్ని తానే చేస్తాను అని చెప్పి మాదిగలను ఓట్ల సాధనాలుగా వాడుకొని మోసం చేశారని ఆయన మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి కాంగ్రెస్ లతోపాటు ఇతర రాజకీయ ప్రక్షాలన్నీ మాదిగలను మోసం చేశాయన్నారు. వచ్చే ఎన్నికల్లో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామని ఏ రాజకీయ పార్టీ అయితే తన మేనిఫెస్టోలో ప్రకటిస్తుందో వారికి మాదిగల మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి యాసం రమేష్, ములుగు జిల్లా యూత్ జేఏసీ అధ్యక్షుడు ఈరెల్లి ప్రదీప్, మండల అధ్యక్షుడు తోకల అంజి, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు చిట్యాల నరేష్ పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

### -గోవా ఎమ్మెల్యే ఉల్లస్ యశ్వంత్ తుయోంకర్



**శాయంపేట, ఆగస్టు 25 మనం న్యూస్ :** తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని గోవా రాష్ట్రంలోని నవెలిం ఎమ్మెల్యే ఉల్లాస్ యశ్వంత్ తుయోంకర్ అన్నారు. శుక్రవారం శాయంపేట మండల కేంద్రంలోని ఎస్వీకేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం కోఆర్డినేటర్ తాటికొండ రవికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైనఉల్లాస్ యశ్వంత్ తుయోంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అవినీతి అక్రమాలను చూసి విసుగు చెందిన ప్రజలు బిఆర్ఎస్ ను గద్దె దింపి బిజెపికి అధికారమిచ్చేందుకు రెడీ అవుతున్నారని చెప్పారు. బూతు అధ్యక్షులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. నయా భారత్ కోసమే సంస్కరణలు చేపట్టామని, ఓటు బ్యాంక్ కోసం కాదని ప్రజల నమ్మకాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాల్సిందేనని దీనివల్ల అవినీతి తగ్గి ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమం అనంతరం శాయంపేట గ్రామానికి చెందిన కార్యకర్త వనం నిర్మల దేవరాజ్ ఇంట్లో వారితో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి నారహరి శెట్టి రామకృష్ణ, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నాగరాజు, ఓబీసీ మోర్చ కార్యదర్శి ఉప్పు రాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు లాడే శివ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చిట్టిరెడ్డి మల్లరెడ్డి, దళిత మోర్చ అధ్యక్షులు మంద సురేష్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, గంగుల రమణారెడ్డి, కోడేపాక స్వరూప, నాయకులు చంద్రమౌళి, సుమన్, నవీన్, భాస్కర్ రెడ్డి, ఖాజా, పాషా, పున్నం, సాంబయ్య, దేవ్ సింగ్, రాజశేఖర్ కార్యకర్తలు శివ తదితరులు పాల్గొన్నారు.

# గండ్రకు సిరికొండ అండ

### -హామీ నిలబెట్టు కునేనా? సిరికొండ వర్గం మద్దతు నామా మాత్రమేనా ?



**భూపాలపల్లి, ఆగస్టు 25, మనం న్యూస్ :** భూపాలపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ టికెట్ లభించిన గండ్ర వెంకట రమణ రెడ్డికి మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అండదండలు ఉంటాయని ప్రకటన చేసినప్పటికీ అతని వర్గీయులు ఏమాత్రం గండ్ర వెంకటరమణ రెడ్డి కి మద్దతుగా ఉంటారనేది అనుమానంగానే ఉంది. గండ్ర వెంకటరమణ రెడ్డికి టికెట్ డిక్లేర్ సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గండ్ర, సిరికొండ మధ్య సయోధ్య కుదిరిచి గండ్ర వెంకటరమణారెడ్డికి టికెట్ కేటాయించినట్లు ఆయన వర్గీలు అంటున్నారు. ముఖ్యమంత్రి ఒత్తిడి మేరకే సిరికొండ మౌనంగా ఉండి గండ్ర వెంకటరమణారెడ్డికి టికెట్ టైమ్ లో ఏమాత్రం ఆరోపణ చేయలేదని అతని వర్గీలంటున్నారు. టికెట్టు డిక్లేర్ చేసిన రోజు గండ్ర వెంకటరమణారెడ్డి, సిరికొండ మధుసూదనాచారిని కలిసి అతని ఆశీస్సులతోపాటు అతని సహాయ సహకార కావాలని కోరారు. దీంతో సిరికొండ తన మద్దతు ఉంటుందని అతనికి తెలియజేశారు. టికెట్ కేటాయింపులు జరగకముందు సిరికొండ వర్గీలు భూపాలపల్లి లో పెద్ద ఎత్తున ధర్నాలు తో పాటు ఓ అభిమాని సెల్ టవర్ కి తన అభిమానాన్ని చాటుకున్నారు. సిరికొండకు టికెట్ కేటాయించకుంటే భూపాలపల్లి నియోజకవర్గం నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న 150 మంది నామినేషన్ వేసి గండ్ర వెంకటరమణారెడ్డి గెలవకుండా ప్రయత్నాలు చేస్తామని వారు కరాకండిగా చెప్పారు. సిరికొండ వర్గీయులు మాత్రం తాము ఎప్పటికీ గండ్ర వెంకటరమణ రెడ్డికి మద్దతు తెలిపే అవకాశాలు లేవని అవసరమైతే ప్రత్యర్థికి తెలుపుతామని బహిరంగనే చర్చించుకుంటున్నారు. భూపాలపల్లి నియోజకవర్గం లోని సిరికొండ అభిమానులంతా గండ్ర వెంకట రమణారెడ్డికి మద్దతు తెలిపేది లేదని ఎదుటి వ్యక్తి కిమద్దతు తెలిపి గెలిపించాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. మా నాయకుడు మౌనంగా ఉన్నప్పటికీ తాము ఎట్టి పరిస్థితుల్లో గండ వెంకటరమణారెడ్డికి మద్దతు తెలిపే లేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో మునిసిపాలిటీ ఎన్నికల సమయంలో సిరికొండ వర్గీయులు ఎవరికీ అతను టికెట్లు కేటాయించలేదని అంతేగాక నామినేట్ పదవుల్లో సైతం సిరికొండ వర్గీలకు ఎలాంటి ప్రాధాన్యాలు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదవులు టికెట్లు కేటాయింపులు తమకు ఎలాంటి ప్రాధాన్యం లేకపోవడంతో తామెందుకు గండ్ర వెంకటరమణ రెడ్డికి మద్దతు తెలపాలని అతని గెలుపుకు కృషి చేయాలని వారు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన అతను అనుచరులకు మాత్రమే ఆయన పదవులు అప్పచెప్పడని పదవులు కాంట్రాక్టు పనులు అప్పగించాలని తమకు ఎక్కడ సైతం ప్రాధాన్యత ఇవ్వలేదని వారు ఆరోపణ చేస్తున్నారు. దీంతో రాబోయే ఎన్నికల్లో సిరికొండ వర్గీయులు వెంకటరమణారెడ్డికి మనస్ఫూర్తిగా మద్దతు ఇవ్వకుంటే ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో గండ్ర వెంకటరామన రెడ్డి సిరికొండ వర్గీలయులనుఏ విధంగా కాంప్రమైజ్ చేసుకుంటాడో వేచి చూడాల్సిందే.

# హుస్నాబాద్ హస్తంలో చీలికలు

### కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన

**భీమదేవరపల్లి, ఆగస్టు 25, మనం న్యూస్ :** హుస్నాబాద్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితి అయోమయంగా మారింది గత కొద్ది రోజులుగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పటినుండి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తిరిగి పూర్వ వైభవం పొందే దిశగా అడుగులు వేస్తున్నట్టుగా కనిపిస్తుంది అని కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఈసారి విజయం సాధిస్తామని నమ్మకంతో ఉన్న తరుణంలో కొత్తగా తెరమీదికి కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్నట్లుగా తెలియడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెండుగా చీలిపోయి ఒకరిని ఒకరు విమర్శించుకునే పరిస్థితిలు తలెత్తాయి. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తానని హామీ ఇస్తేనే పార్టీలో చేరినట్లు గతంలో రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో తిరిగి పార్టీలోకి వచ్చినట్లు ప్రవీణ్ రెడ్డి అనుచరులు తెలియజేయడం జరిగింది. ఇప్పుడు ఇద్దరిలో ఎవరికి టికెట్ వస్తుందా అనేది ఒక మిస్టరీగా మారింది ఇద్దరు నాయకులు బలాబలాలు చూసినట్లయితే పొన్నం ప్రభాకర్ తన సొంత నియోజకవర్గంలో చావు తప్పి కన్నులు లొట్ట పోయినట్లయితే కనీసం డిపాజిట్ రావడమే కష్టమైంది అటువంటి పరిస్థితుల్లో అక్కడ గంగుల కమలాకర్ బండి సంజయ్ వారిద్దరిని తట్టుకుని గెలవడం కష్టమని భావించి హుస్నాబాద్ టికెట్ ఆశిస్తున్నట్లుగా పలువురు కాంగ్రెస్ నాయకులు పరోక్షంగా చర్చించుకుంటున్నారు. ప్రవీణ్ రెడ్డి కి గతంలో పనిచేసిన అభివృద్ధి పనులు కూడా ఆయనకు కలిసివచ్చే సానుకూల అంశాలుగా ఉన్నాయి పొన్నం ప్రభాకర్ టికెట్ ఇచ్చినట్లయితే మళ్లీ నాన్ లోకల్ క్యాండిడేట్లకు టికెట్ ఇస్తే ఎలా గెలుస్తారని ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి పెద్దగా నిధులు ఏమి ఇచ్చాడు అనేటువంటి విమర్శ కూడా లేకపోలేదు ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు ఎలక్షన్ల నాటికి తీవ్రమయ్యే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ శ్రేణులు పొన్నంకు టికెట్ ఇస్తే హస్తం కనీసం పోటీలో నిలుస్తుందో లేదోనని వాపోతున్నారు. ఇన్‌డైరెక్ట్ గా సతీష్ కుమార్ మూడోసారి విజయం సాధించడానికి కాంగ్రెస్ పార్టీ ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని పోరాడకుండానే ఓడిపోతున్నామని కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన కలుగుతుంది. ప్రవీణ్ రెడ్డి గడప గడపకు కాంగ్రెస్ అనే నినాదంతో దాదాపుగా 70 శాతం గ్రామాలను తిరిగి చాలామంది కార్యకర్తలని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది గతంలోనూ పొన్నంతో పడకనే పార్టీని వీడారని కాంగ్రెస్ శ్రేణులు గుసగుస లాడుతున్నాయి ఏది ఏమైనా భవిష్యత్తులో కాంగ్రెస్ పరిస్థితి ఏమిటి అనేది టికెట్ ఇచ్చే నాయకుల పైనే ఆధారపడి ఉందని కాంగ్రెస్ శ్రేణులు అంతర్మదన పడుతున్నారు.

## భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంఘం ఇంచార్జి గా విజయగిరి సమ్మయ్య

**మల్హర్, ఆగస్టు 25, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంఘం ఇంచార్జ్ గా విజయగిరి సమ్మయ్యను నియమించారు. జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం సత్యనారాయణ ఆధ్వర్యంలో బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ గా విజయగిరి సమ్మయ్యకు శుక్రవారం నాడు హైదరాబాద్ లో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య మాట్లాడుతూ నా పైన నమ్మకంతో బీసీ సంఘం జిల్లా ఇన్చార్జిగా నియమించినందుకు జాతీయ బీసీ



సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం సత్యనారాయణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని బీసీ సమస్యల మీద బీసీ హక్కుల సాధనకై నిరంతరం బీసీ ఉద్యమం చేయడానికి పోరాటానికి ముందు ఉంటానని అన్నారు. బీసీ కుల బంధువులందరికీ ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు విజయగిరి సమ్మయ్య అన్నారు. తెలంగాణ బీసీ ఉద్యమ ముద్దుబిడ్డ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు గురువారం వారిని కలిసామని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజవర్గంలోని కాటారం సబ్ డివిజన్ లోని బీసీల సమస్యలను కృష్ణయ్య దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మంథని నియోజక వర్గం కాటారం కేంద్రంలో త్వరలో బీసీ హక్కుల సాధనకై భారీ బహిరంగ సభకు వస్తానని కృష్ణయ్య హామీ ఇవ్వడం జరిగినదని తెలిపారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన






**హనుమకొండ టౌన్, ఆగస్టు 25, మనం న్యూస్ :** ప్రభుత్వ ఆయుర్వేద బోధన ఆసుపత్రి వరంగల్ వారి సహకారంతో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాల పురం వారు నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరము 53 వ డివిజన్ లష్కర్ సింగారంలోని కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన స్థానిక కార్పొరేటర్ సోదా కిరణ్ ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని ప్రారంభిస్తూ ప్రాచీన ఆయుర్వేదాన్ని అనుకరించుట ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించగలమని కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్బోదించారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోహనాచారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆయుర్వేద బోధన ఆసుపత్రి వరంగల్లో అన్ని రకాల వ్యాధులకు అన్ని వర్గాల ప్రజలకు ప్రాణాంతక వ్యాధులకు చికిత్సలు అందించుట జరుగుతున్నది కనుక హాస్పిటల్ లో నిష్ణాతులైన వైద్యుల సహకారంతో అన్నిసౌకర్యములు మందులు పడకల ఆసుపత్రి కలిగినందున పూర్తిస్థాయిలో వినియోగించుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించండి అని కోరారు. వైద్య శిబిరంలో డాక్టర్లు, ఫార్మసిస్టులు వచ్చిన రోగులను పరిశీలించి సంతృప్తిగా మందులు అందజేశారు. డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ మైదం రాజు, డాక్టర్ స్వరూప బృందం ఆధ్వర్యంలో వైద్య చికిత్సలు అందించారు. స్థానిక ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆర్పీలు హాజరైన జిల్లా సంక్షేమ శాఖ అధికారిని భాగ్యలక్ష్మి పాల్గొని ఈ స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించడంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు అభినందనీయులుగా పేర్కొన్నారు. సభా కార్యక్రమములో సంస్థ అధ్యక్షులు దామెర నరసయ్య, ఉపాధ్యక్షులు నాగులుగాం నరసయ్య, కార్యదర్శి తేరాల యుగంధర్, కోశాధికారి కొండబత్తిని రాజేందర్, దామోదర్, పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయాలనికి విరాళం చేసిన గుడి వంశీ



**లింగాల ఘనపురం, ఆగస్టు 25, మనం న్యూస్ :** మండలంలోని నాగారం గ్రామంలో నిర్మాణం చేస్తున్న పోచమ్మ దేవాలయం కు స్థానిక జెడ్పీటీసీ గుడి వంశిదర్ రెడ్డి రూ. 25 వేలు విరాళం అందజేశారు. నాగారం గ్రామానికి చెందిన సర్పంచ్ బొట్ల భాస్కర్. గ్రామ పెద్దలు కలిసి హైద్రాబాద్ లో జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు. తమ గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి విరాళం కోరగా వెంటనే అందజేసినందుకు కృతజ్ఞతలు తేలిపారు. కలిసిన వారిలో మోటికే సోమరాజు, గొల్లపల్లి ఏళ్లగౌడ్, ఉల్లెంగుల సాయికుమార్, గిరి, భాస్కర్, దండు ఉపేందర్, గొల్లపల్లి రమేష్, శివ, పోశాల్, రాజు, రమేష్ తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణా ఉద్యమ నాయకురాలు రహీమున్నిసా



**హనుమకొండ, ఆగస్టు 25, మనం ప్రతినిధి :** తెలంగాణా ఉద్యమ నాయకురాలు రహీమున్నిసా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన ముఖ్య అనుచరులతో శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్ ఆధ్వర్యంలో టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తంరావు దళ్వి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి రహీమున్నిసా తన ముఖ్య అనుచరులకు కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.తెలంగాణా కోసం అహర్నిశలు కొట్లాడిన తెలంగాణా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రహీమున్నిసా పై 153 కేసులు ఉన్నాయి. తెలంగాణా రాష్ట్రము ఏర్పడిన తర్వాత అధికరంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణా కోసం కొట్లాడిన రహీమున్నిసా పై ఉన్న కేసుల్లో ఇప్పటి వరకు ఏ ఒక్క కేసు ఎత్తేయలేదని, మైనారిటీలను, తెలంగాణా కోసం కొట్లాడిన ఉద్యమకారులను విస్మరించిందని వారికి ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. రహీమున్నిస్సాతో పాటు ముఖ్య అనుచరులైన మహమ్మద్ నజీమా బేగం, మహమ్మద్ నిజాముద్దీన్, మహమ్మద్ సాబీర్, మహమ్మద్ సమీర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఆయుబ్, జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ బాఖి, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం, మైనారిటీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అజహర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

**పర్వతగిరి, ఆగస్టు 25, మనం న్యూస్ :** ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అర్హులైన యువత ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవా లని, తహసీల్దార్ వెంకటస్వామి సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఎమ్మార్వో మాట్లాడుతూ 1-10-2023 నాటికి వయస్సు 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలని, బూత్ లెవల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ఆగస్టు 26,27, సెప్టెంబర్ 2,3 వ తేదీల్లో అందుబాటులో వుంటారు. అర్హులందరూ తప్పని సరిగా ఓటు నమోదు చేయించుకోవాలని పర్వతగిరి తహశీల్దార్ వెంకటస్వామి తెలిపారు.

# బల్దియా హార్టికల్చర్ అధికారిగా రమేష్





**వరంగల్ మట్టెవాడ, ఆగస్టు 25, మనం న్యూస్ :** బల్దియా హార్టికల్చర్ అధికారిగా బి రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మేయర్ క్యాంప్ కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వహించి ప్రస్తుతం బల్దియా లో హెచ్ఓ గా నియామకం అయ్యారు.

**మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారిగా రాజేష్ కుమార్ గౌడ్....**

మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారి (టిపిఆర్ఓ)గా నియమితులైన కోలా రాజేష్ కుమార్ గౌడ్ శుక్రవారం మేయర్ క్యాంప్ కార్యాలయం లో నగర మేయర్ గుండు సుధారాణి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించండి

### -డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చిన మీసేవ కేంద్రాల నిర్వహకులు



**పరకాల, ఆగస్టు 25, మనం న్యూస్ :** మీ సేవ కేంద్రాల నిర్వహకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ తాసిల్దార్ సూర్యప్రకాష్ కి వినతిపత్రం ఇచ్చారు 2017 నాటికి మీసేవ ట్రాన్జక్షన్స్ 10 కోట్లు కన్స్ట్రక్షన్స్ దాటిన కూడా మీసేవ నిర్వాహకులకు కనీస గుర్తింపు కూడా లేకుండా పోయిందని వారు వాపోయారు ఒకప్పుడు మీసేవ నిర్వాహకన కేంద్రం నలుగురికి జీవనోపాధిగా కలిగి ఉండేదని నేడు ఒకరు బతకడం కూడా ఘనంగా మారిందని వారు అన్నారు 2010లో ఉన్న సర్వీసులను పునరుద్ధరించాలని కమిషన్లు పెంచాలని ధరణికి సంబంధించిన సర్వీసులు అన్ని మీసేవ లాగిన్ లోనే ఉంచాలని ప్రతి మీసేవ యజమాని కుటుంబానికి హెల్త్ కార్డు మరియు ప్రతి సంవత్సరం చెల్లించే ఎంఎస్సి ఫీజులు రద్దు చేయాలని స్టేషనరీ పేపర్లను ఉచితంగా పంపిణీ చేయాలని వారు కోరారు వాటితోపాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు నేడు తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగం పురోగతి సాధించడంలో మీసేవ నిర్వాహకుల పాత్ర కూడా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు పల్నాటి రాజేందర్ వేముల రాజేందర్ నారగాని రమేష్ పుల్లూరి సునీల్ అజయ్ వెంకట్ రెడ్డి తదితర మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



**కాటారం, ఆగస్టు 25, మనం న్యూస్ :** కాటారం మండల నూతన ఎస్ఎఫ్ఐ కమిటీని శుక్రవారం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా కనకాల తరుణ్, మండల కార్యదర్శిగా నైనాల సంధ్యారాణి, సహాయ కార్యదర్శిగా బొడ్డు సాగర్లను ఎన్నుకున్నారు. ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని నాయకులు తెలిపారు.

### వరలక్ష్మి వ్రత కార్యక్రమంలో పాల్గొన్న

## మున్సిపల్ చైర్ పర్సన్



**పరకాల, ఆగస్టు 25, మనం న్యూస్ :** పరకాల పట్టణంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ వరలక్ష్మి వ్రత ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పరకాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ సొద అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇనగాల వెంకట్రామరెడ్డి దరఖాస్తు



**పరకాల, ఆగస్టు 25, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్ని రకాలుగా అర్హతలు ఉందని తనకు అవకాశం కల్పించాలని అన్ని మండలాలు డివిజన్ అధ్యక్షులు జిల్లా నాయకులు కోరారు పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రకటించాలని కోరుతూ కాంగ్రెస్ అధిష్టానం టీపీసీసీ అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రోజు గాంధీ భవన్ లో టీపీసీసీ ఎలక్షన్ కమిటీ అధికారికి పూర్తి వివరాలతో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దరఖాస్తు నమోదు చేయడం జరిగింది . ఆయనతోపాటు పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాల, పరకాల పట్టణ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ చెందిన మూడు డివిజన్ల అధ్యక్షులు , జిల్లా నాయకులు కోరారు

## లక్ష్మీపురం సర్పంచ్ రాజీనామా



**పరకాల, ఆగస్టు 25, మనం న్యూస్ :** పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ సర్పంచ్ పదవికి రాజీనామా చేసి శుక్రవారం రోజు పరకాల పట్టణంలోని రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరకాల మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి ఎటువంటి నిధులు ఎమ్మెల్యే ఇవ్వట్లేదని, మహిళలు ఎమ్మెల్యేలను మహిళ భవనం కావాలంటే మీ సర్పంచి సహకరిస్తాలేదని చెప్పదని అన్నారు. ప్రతి అభివృద్ధికి సర్పంచి అడ్డమని చెప్పడంతో తను ఆవేదన చెంది సర్పంచి పదవికి రాజీనామా చేశానని అన్నారు. సర్పంచిగా నేను లేకపోవడంతో ఇప్పుడైనా పరకాల ఎమ్మెల్యే లక్ష్మిపురం గ్రామాన్ని పట్టించుకోని అన్ని విధాల అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అభివృద్ధి పరచకుంటే తాను కూడ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే చల్లాను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**నడికూడ, ఆగస్టు 25, మనం న్యూస్ :** శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నడికూడ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు, బిఆర్ఎస్ నాయకులు అట్టం బాబు, రాచర్ల కిరణ్, మిన్నపురం సంతోష్ , రాయరాకుల రఘు, ఆంధ్రప్రభ రిపోర్టర్ నారగాని రమేష్, మనం రిపోర్టర్ పొడిశెట్టి సతీష్ తదితరులు ఉన్నారు.